SRI CHITTEM NARSI REDDY MEMORIAL

# GOVT. DEGREE COLLEGE .

NARAYANPET DIST-509120

**3056**

# DEPT. OF TELUGU

## STUDENT STUDY PROJECT

## RECORD

# SCNM GOVERNMENT DEGREE COLLEGE, NARAYANPET-509210

## STUDENT STUDY PROJECT

GROUP : Bcom (CA) 3rd year e/m.　　　　ACADEMIC YEAR : 2022-2023.

NAME OF THE DEPARTMENT : Telugu.

| S.No | Study Project Title | Name of the Guide | Name of the Student | Submission Date | Remarks |
|---|---|---|---|---|---|
| 1. | కాళోజీ నారాయణరావు జీవిత చరిత్ర | పి. వెంకటయ్య. | బి. శాంతి.<br>వి. స్వాతి.<br>యమ్. గీత<br>జ్యోతి<br>కె. అనిల్ కుమార్ | 05-4-2023 | |

Signature of the Guide

Dept. of HOD

PRINCIPAL
Sri Chittem NarsiReddy Memorial Govt. Degree College
NARAYANPET - 509 210
Narayanpet Dist. T.S

తెలుగు పరికల్పన పత్రం - 2022 - 2023


శ్రీ చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ

డిగ్రీ కళాశాల - నారాయణపేట

- 501210.

అంశం :- కాళోజీ నారాయణరావు జీవిత చరిత్ర

| క్రమ సంఖ్య | విద్యార్థి పేరు | హాల్ టికెట్ నెంబరు |
|---|---|---|
| 1 | బి. కావేరి | 210330564051005 |
| 2. | వి. స్వాతి | 210330564051092 |
| 3. | యమ్. గీత | 210330564051061 |
| 4. | జ్యోతి. | 210330564051032 |
| 5. | కె. అనిల్ కుమార్ | 210330564051034. |
| 6 | | |



## కాళోజీ నారాయణరావు

ప్రజాకవి రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం
రాంరాజా "కాళోజీ సెప్టెంబరు 9, 1914- నవంబరు 13, 2002)
కాళోజీ నారాయణరావు లేదా కాళోజీ లేదా కాళన్న"గా
సుపరిచితులు. అతను తెలంగాణా ప్రజల ప్రతి ఉద్యమం
యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడుతాడు. అతను రాజకీయ
సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం వ్రాసిన ప్రజాకవి
హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది.
మొత్తంగా తెలంగాణా జీవిత చలనశీలి కాళోజీ. పుట్టుక,
చావులు కాకుండా బతుకంతా తెలంగాణా కోసం తపించిన మహనీయుడు,
వైతాళికుడు కాళోజీ. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి,
అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడు.
అతను స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణా
ఉద్యమకారుడు. అతను 1992లో భారతదేశ రెండవ
అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు.
అతని జన్మదినాన్ని తెలంగాణా ప్రభుత్వం తెలంగాణా

ఘనంగా విశిష్టంగా చేసి గౌరవించింది.

## జీవిత విశేషాలు

బీజాపూర్ జిల్లా లోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించాడు. అతని తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడపడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు.

కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. నా గొడవ పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణా ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం అతని గేయాల్లో రూపు కడతాయి. బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడికొండలో స్థిరపడింది.

ప్రాథమిక విద్యానంతరం హైదరాబాదు పాతబస్తీలోని చేమహాల్ న్యాయపాఠశాలలో కొంతకాలం చదివిన కాళోజీ, అటు తరువాత సిటీ కాలేజీలోనూ, హన్మకొండలోని కాలేజియేట్ ఉన్నత పాఠశాలలోనూ మెట్రిక్యులేషన్ పూర్తిచేశాడు. చదువు కొనసాగించి 1939 లో హైదరాబాదులో ఉన్నత న్యాయస్థానానికి అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాల నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందాడు. 1930 నుంచే

కాళోజీ గ్రంథాలయోద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నాడు.

## వ్యక్తిగత జీవితం

కాళోజీకి జన్మించిన ఆరునెలలకే తల్లి రమాబాయమ్మ చనిపోవడంతో అన్న అమ్మగా మారి తమ్ముడు కాళోజీని పెంచి పెద్ద చేసాడు. అతని అన్న కాళోజీ రామేశ్వరరావు ఉర్దూ కవి. తమ్ముడికన్నా అన్న ఆరు సంవత్సరాలు పెద్ద. కాళోజీ రామేశ్వరరావు షాద్ పేరుతో ఉర్దూ కవిత్వం రాసారు. తమ్ముడి వైపరీత్య చేతనం వల్ల అతని ప్రతిభ వెనకబడిపోయినా వాళ్లిద్దరూ అన్యోన్యంగా బతికారు. న్యాయ సాస్త్రం చదివుండి కాళోజీ ఏనాడూ రూపాయి సంపాదించకపోయినా అతనే ఇల్లు గడుపుతూ వచ్చాడు. ఒకవిధంగా తండ్రి తర్వాత తండ్రిలా సాకుతుంటూ వచ్చాడు. 1996లో రామేశ్వరరావు చనిపోయినప్పుడు, నేను నా అరవయేట మా అన్న భుజాల మీది కెక్కినాను. అతను మరణించేదాకా దిగలేదు. నేను అతను భుజాల మీదికెక్కడం గొప్ప కాదు. 70 ఏళ్ల వరకూ అతను నన్ను దించకుండా ఉండటం గొప్ప అన్నాడు.

## రాజకీయ జీవితం

అతను ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా 1958 నుండి 1960 వరకు పని చేసారు. రెండేళ్లు ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా ఉన్నాడు. అతను ఆంధ్ర సారస్వత పరిషత్

వ్యవస్థాపక సభ్యుడు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీలో సభ్యుడు. అతను తెలంగాణా రచయితల సంఘం అధ్యక్షులుగా-గా ఉన్నారు. 1977లో సత్తుపల్లి (ఖమ్మం జిల్లా) నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పై పోటీ చేసాడు కానీ ఓడిపోయాడు.

## పురస్కారాలు, గౌరవాలు

* 1992 లో పద్మవిభూషణ్ - భారత రెండవ అత్యున్నత పౌర పురస్కారం
* 1972లో తామ్రపత్ర పురస్కారం.
* 1968లో జీవన గీత రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనువాద పురస్కారం.
* బూర్గుల రామకృష్ణారావు మెమోరియల్ మొదటి పురస్కారం
* ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే 1981లో సత్కారం
* "ప్రజాకవి" బిరుదు
* ఆంధ్రప్రదేశ్‌లో అనేక సాహితీ సంస్థలచే సన్మానాలు
* రామినేని ఫౌండేషన్ అవార్డు
* గాడిచర్ల ఫౌండేషన్ అవార్డు
* కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ వారు 1992లో డాక్టరేట్ ప్రదానం చేసారు.
* 1996లో సహృదయ సాహితీ విశాఖ వారి గురజాడ అవార్డు
* 1996లో కళాసాగర్ మద్రాస్ వారి విశిష్ట పురస్కారం.

...గా! ఇదాగా! ఇదాగా!!!

1943 లోనే అతను కథల్ని "కాళోజీ కథలు" పేరుతో అచ్చులో దంపానావలి ఆంధ్ర పబ్లిషింగ్ కంపెనీకి చెందిన అణాగ్రంథ-మాల సంఖ్య లేని పుస్తకాలలో ప్రత్యేకంగా ప్రచురించింది.

## తెలంగాణా వాదం

* నిజాం తెగబడింది కాళోజీకి వరంగల్ నగర బహిష్కారం విధించాడు. కాళోజీ మరింత తీవ్రంగా ఆంక్షల భావంతో అక్షరం సంధించాడు. 1939 ల, 1943 ల రెండుసార్లు జైలుకి వెళ్ళొచ్చింది.
* ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు పాములపర్తి సదాశివరావుతో కలిసి తెలంగాణా ప్రత్యేక సంచిక వెలువరించాడు. కావాలనే అన్నాడు. తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాన్ని విశాలాంధ్ర వ్యతిరేకిస్తూ ప్రత్యేక తెలంగాణా కావాలని అన్నాడు.
* ఆంధ్ర జనసంఘం, ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్రమహాసభ, తెలంగాణ రచయితల సంఘం సంస్థల నిర్మాణాలలో కాళోజీ భాగం ఉంది.
* పి.వి. నరసింహారావు లాంటి ఎందరికో అతను సాహిత్యం, రాజకీయాల్లో మార్గదర్శనం చేసాడు.
* విశాలాంధ్ర సమస్యలు గమనించి అతను 1969 లో ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో కలిసాడు.
* ఇన్ని సందర్భాల్లో అసలుసిసలైన తెలంగాణావాదిగా జీవించాడు.

# SCNM GOVERNMENT DEGREE COLLEGE, NARAYANPET-509210
## STUDENT STUDY PROJECT

GROUP : BSC BZC EM

ACADEMIC YEAR : 2022-2023

NAME OF THE DEPARTMENT : Telugu

| S.No | Study Project Title | Name of the Guide | Name of the Student | Submission Date | Remarks |
|---|---|---|---|---|---|
| 1) | [illegible] | | → K. Akhila 230330564451031<br>→ B. Jyothi 230330564451012<br>→ T. Radha 230330564452017<br>→ S. Radhika 230330564452011<br>→ B. Prakruthi 230330564451008 | 09.09.23 | |

Signature of the Guide

Dept of HOD

PRINCIPAL

Sri Chinna NarsiReddy Memorial Govt. Degree College NARAYANPET - 509210 Narayanpet Dist. T.S.

# తెలుగు పరికల్పన

శ్రీ చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల

నారాయణపేట – 509210

అంశము :- బతుకమ్మ

| క్రమ సంఖ్య | విద్యార్థి పేరు | హాల్ టికెట్ నంబర్ |
|---|---|---|
| 1 | K. Akhila | 230330564451031 |
| 2 | B. Jyothi | 230330564451012 |
| 3. | T. Radha | 230330564452017 |
| 4. | S. Radhika | 230330564452014 |
| 5 | B. prakruthi | 230330564451008 |

K. Akhila

BZC– 1st year E/M

230330564451031

## బతుకమ్మ పండుగ

తెలంగాణ పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే పండుగ బతుకమ్మ. ఇది పూల జాతర. "సెప్టెంబర్" లేదా "అక్టోబర్" నెలల్లో వచ్చే "ఆశ్వయుజ శుద్ధ" "పాడ్యమి" మొదలుకొని తొమ్మిది రోజుల వరకు తీరున బతుకమ్మను పూలతో పేర్చి జరుపు పండుగ. తెలంగాణకు మాత్రమే సంబంధమైన పండుగ.

ప్రకృతిని పూజించు

### బతుకమ్మ :-

ఎంతో చరిత్ర ఉన్న ఈ పండుగ వెనుక కూడా అనేక కథలున్నాయి. రాజైన ధర్మాంగదునికి వందమంది కుమారులు పుట్టారు. అందరూ యుద్ధంలో మరణిస్తారు. చాలాకాలం తర్వాత లక్ష్మీదేవి వరప్రసాదంతో వారికి ఓ ఆడపిల్ల పుడుతుంది. పుట్టిన పుట్టుకే పోరాటమైన ఆ పాపకు బతుకమ్మ అని పేరు పెట్టి, నిండు నూరేళ్ళు బతకాలని ఆ పాపను అందరూ ఆశీర్వదిస్తారు.

* గునుగు, చామంతి, అడవి చామంతి, తంగేడు, కట్ల, పిచ్చుకాలి, బీర, గన్నేరు, పచ్చగన్నేరు, రుద్రాక్ష, బీర, గుమ్మడి, బంతి, ముద్దబంతి వంటి రకరకాల పూలను సేకరించి రంగు రంగులుగా పేర్చి పైన పసుపు ముద్దను పెట్టి గౌరిదేవిగా కొలుస్తారు.

### సద్దుల బతుకమ్మ :-

దసరాకు ఒకటి, రెండు రోజుల ముందు సద్దుల బతుకమ్మను జరుపుకొంటారు. ఆ రోజు కుటుంబ సభ్యులంతా ఇంట్లోనే ఉంటారు.

* బతుకమ్మను పెద్దగా పేరుస్తుంటారు. కొత్త బట్టలు కట్టుకుంటారు. ఆడబిడ్డలను, బంధువులను పిలుచుకుంటారు.
* జొన్నపిండి, మక్కపిండి, బెల్లం, పెసరపిండి, నెయ్యితో చేసిన మలీద, సత్తుపిండి, [illegible], పెసరపప్పు, బెల్లంతో సద్దులను తయారు చేస్తారు.

* చెరువు దగ్గర బతుకమ్మలను ఉంచి చుట్టూరా ఆడిపాడి చెరువులో సాగనంపుతారు.

* మహిళలంతా నీటిపైకి వెళ్ళి నీటిలో బతుకమ్మను ఉంచి నీటితో చెరువులోని ఒడ్డునుంచి నీటి ఇత్తడి చెంబులలో వసకు తీస్తారు.

తొమ్మిది రోజులు :-

తొమ్మిదిరోజులు తొమ్మిది పేర్లతో బతుకమ్మను పిలిచి కొలుస్తారు. తొమ్మిది రకాల ఫలహారాలను సమర్పిస్తారు.

* మొదటిరోజు మహాలయ అమావాస్య (పెత్రమాస) నాడు పెద్దలకు బియ్యం ఇచ్చినాక బతుకమ్మను పేరుస్తారు.

* ఈరోజు "ఎంగిలిపూల బతుకమ్మ" అని పిలుస్తారు. ఈరోజు పప్పు, నూకలు, బెల్లం, చక్కెరను ఫలహారంగా పెడతారు.

* రెండవరోజు "అటుకుల బతుకమ్మ" అంటారు. ఈరోజు పప్పు, బెల్లం, అటుకులు ప్రసాదం చేస్తారు.

* మూడవరోజున "ముద్దపప్పు బతుకమ్మగా" పిలుస్తారు. ఈరోజు ముద్దపప్పు బెల్లం ప్రసాదం చేస్తారు.

* నాలుగవరోజు నానబియ్యం, ఐదవరోజు అట్ల బతుకమ్మ. ఆరవరోజు అలకం బతుకమ్మ.

* ఈ ఆరవ రోజును "అర్రెం" అంటారు. ఈరోజు ఎవరి ఇళ్ళల్లో కూడా బతుకమ్మ ఆడరు.

* ఏడవరోజు "వేపకాయల బతుకమ్మ" ఎనిమిదవరోజు "వెన్నముద్దల బతుకమ్మగా" పిలుస్తారు.

* తొమ్మిదవరోజున "సద్దుల" "బతుకమ్మగా" పిలుస్తారు.

...లు ( సామూహిక నృత్యాలు ) :-

...మాసం అంటే ఆశ్వయుజమాసం ప్రారంభంలో 9 రోజులు ఆ రోజుల్లో ... రంగుల్లో బతుకమ్మను పేర్చుతారు తంగేడు గునుగు దగ్గర, పువ్వుల ... రంగులలో పేర్చి సమానంగా బతుకమ్మల పెట్టి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ పాడుతూ ఆడతారు.

(...) లయ, చప్పట్లు :-

బతుకమ్మ అంటే ఒక ప్రత్యేకత ఉంది. ఒక పద్ధతి ప్రకారం అడుగులు ... చప్పట్లు కొడుతూ గుండ్రంగా తిరుగుతూ వంగి లేస్తూ లయబద్ధంగా ...తారు. ఆట, పాట, నాట్యం ఈ మూడింటిలో పాటకు ఎక్కువ ప్రాముఖ్యం ఉంటుంది.

బతుకమ్మ పాటలు :-

బతుకమ్మ పాటలు బాణీలు, ఎంతో ప్రసిద్ధిగాంచినవి. ఇందులో పౌరాణిక కథలు ...ణాలు, వీరి, ఆచారాలను, భావాను కలుపుకొని పౌరాణిక కథలను ...ల ఆట, కోల్ ఆట, చందమామ ఆట, గౌరమ్మ ఆట, ఉయ్యాల ఆట, ...ల ఆట మొదలైన చివరన చేరుస్తూ పాటలు పాడుతారు.

* ఈ పండుగకు ఆడపిల్లలు అత్తవారిల్లు పుట్టింటికి చేరుకుంటారు. అవివాహితులు, కన్యలు ఆడపిల్లలకు కళ్యాణమును బతుకమ్మను ...

...ల్ల ఉయ్యాల పాటలు :

ఇద్దరక్క చెల్లెండ్లు ఉయ్యాలో ఒక్కూరికిచ్చిరి ఉయ్యాలో...
ఒక్కడే మాయన్న ఉయ్యాలో వచ్చన్నపోడాయె ఉయ్యాలో
వచ్చన్నపోడు ఉయ్యాలో చూసన్నపోడాయె ఉయ్యాలో
ఎల్లక్క చెల్లెలు ఉయ్యాలో వరద్దలాయె ఉయ్యాలో

## పల్లె గాలులకి వెల్లువలకి అనుమతి :-

కలవారి కోడలు ఉయ్యాలో కలికి కామాక్షి ఉయ్యాలో
వంటింట్లో కూర్చుంది ఉయ్యాలో వాకిలి తెరుచుకొని ఉయ్యాలో
అప్పుడే కామాక్షి ఉయ్యాలో అన్నదమ్ముల్లారా ఉయ్యాలో
కాళ్ళకు నీళ్ళిచ్చి ఉయ్యాలో కన్నీళ్లు తీసె ఉయ్యాలో
ఎందుకు చెల్లెలా ఉయ్యాలో ఏడవకమ్మ నాకు ఉయ్యాలో
కట్టుకో బట్టలు ఉయ్యాలో పెట్టుకో సొమ్ములు ఉయ్యాలో

ముత్తెలాంటి అన్న ఉయ్యాలో ఓ మాయన్నగారు ఉయ్యాలో
మాయన్న వచ్చిండు ఉయ్యాలో ముత్యాలంపాడా ఉయ్యాలో
నా సరుగ నా సరుగ ఉయ్యాలోన్ని చిత్రరుచుగు ఉయ్యాలో
వత్తె ఆరిటల అన్న ఉయ్యాలోన్ని ఓ అత్తగారు ఉయ్యాలో

## శేషు జీవనం :-

శ్రీరాముడు మొంటొచ్చు మురళి
సీతా జాబిల్లగట్టు మురళి
రఘురాముడు ఆడుగొచ్చు మురళి
జానకి నాయకట్టు మురళి . . .

## పెద్ద బతుకమ్మను పోసి ఇంటికి వచ్చేటప్పుడు :-

పసుపు పూలిస్తున్నా గౌరమ్మ పసుపు సాగిస్తున్నా గౌరమ్మ
తంగేడు పూలిస్తున్నా గౌరమ్మ తంగేడు సాగిస్తున్నా గౌరమ్మ...

## తెలంగాణ ఉత్సవాలు బతుకమ్మ :-

తెలంగాణ ఉత్సవాలలో బతుకమ్మ పండుగ, బోనాలు సమ్మక్క సారలమ్మ జాతర ముఖ్యమైనవి. నాడు బతుకమ్మలు, బోనాలు, ఉత్సవాలలో పాలుపంచుకుంటారు. మహిళలు ఉత్సవాలలో కొత్త చీరలు ధరిస్తారు. మహిళలు బతుకమ్మలను ఆడి పాడి ఆనందం పొందుతారు స్వాగతం చెప్పి సందడి చేస్తారు ప్రజలు.

## బతుకమ్మ - పర్యావరణం :-

బతుకమ్మ ప్రకృతిని ఆరాధించే పండుగ. పూలను పేర్చుతూ ఆరాధించడం, ఈ బతుకమ్మను కొలనులో నిమజ్జనం చేయడం వల్ల తెలంగాణ ప్రజల సంస్కృతి తెలుస్తుంది.

* ఇంత చక్కని శబ్దాలతో జరుపుకునే బతుకమ్మ తెలంగాణాలో ఎక్కడ చూసినా కనిపించేది. అందుకే బతుకమ్మ పేరు పెట్టుకొన్నారు.

* బతుకమ్మ పర్వదినాన ఆడే ఆటలు, పాటలు, మహిళ వేషధారణ. పాత్రలు చెరువులలో కలవడం వల్ల నీటి శుద్ధి జరుగుతుంది.

* అందుకే బతుకమ్మ పండుగ ప్రకృతి పండుగ అయింది.